

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 2, డిసెంబర్ 2023 8 పేజీలు

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే : ఎస్పీ

విశాలాంధ్ర -కడప : పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపియస్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత , స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

సంక్షేమ సారథి వైఎస్ జగన్

'గడపగడపకు' కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని టిసుంకేసుల గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. రాష్ట్రాభివృద్ధిని సాధించాలన్నా పేదవాడికి సంక్షేమ ఫలాలు దక్కాలన్నా వైఎస్ జగన్ మరోమారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులందరికీ ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. పేదవారికి నవరత్నాలతో లబ్ధి చేకూరుతోందని గుర్తుచేశారు. అంతకుముందు ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు బాణాసంచా పేలుళ్ళ, డప్పువాయిద్యాలతో పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువలు, పూలమాలలతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఈటీపీఆర్‌డీ రంతుల్లయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎం.మోహన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు, రేపు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈ నెల 2, 3 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి... ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా... ముసాయిదా ప్రచురణ నుంచి నేటివరకు పెండింగ్ లో ఉన్న ఫారంలు, 18-19 యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు పెండింగ్, ఎపిక్ కార్డుల జనరేషన్ పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల జాబితా పై మీడియా లో వచ్చిన అంశాలలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్డిసి శ్రీలేఖ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ... ముసాయిదా ఓటర్ల జాబితాను వందశాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఇందుకు ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఫారం 9, 10, 11, 11ఏ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితాలో చేర్పులు తొలగింపులు తీసుకున్న పరిష్కార వివరాలను రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. డిసెంబర్ 2, 3 శని ఆదివారంలలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బీఎల్వోలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉండేలా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. డిసెంబర్ 9 లోపు పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. అనామిలీస్ ఓట్లు, పిఎస్ఈ, డిఎస్ఈ జనరేషన్ పక్కాగా చేయాలన్నారు. బల్క్ గా అందిన దరఖాస్తులపై కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటర్ను కూడా తొలగించరాదని స్పష్టం చేశారు. చేర్పులు తొలగింపులు మృతులు సంబంధించి బీఎల్వోలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. నిరంతరం ఓటర్ల జాబితా స్వచీకరణ పనిలో నిమగ్నం కావాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నియోజకవర్గ ఈఆర్వోలతో మాట్లాడుతూ.... ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే రకమైన ఫోటోలు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మృతులు, ఒక ఇంటి నెంబర్ పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తి పేరున రెండు మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపునకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర -కడప : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 'ప్రపంచ ఎయిడ్స్ దినం' "సంఘాలను నడిపించనివ్వండి" అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా విచ్చేసిన కడప నగరపాలక కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ శుక్రవారం వర్ష ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికి కళాశాలల మరియు వైద్య శాఖలు స్పందించిన తీరు అభినందనియామని ప్రసంశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి యస్. రవిబాబు గారు, డాక్టర్ ఉమామహేశ్వర రావు జిల్లా అధికారులందరూ, జిల్లా ఎయిడ్స్ మండలి డిస్టిక్ టీం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించడం జరిగింది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ సంవత్సరం 2023 కమ్యునిటీస్ లీడ్ "సంఘాలను నడిపించ నివ్వండి" అనే నినాదం తీసుకు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాలీ అనంతరము జిల్లా కలెక్టరేట్ సభా భవనం నందు ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ షైక్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా న్యాయ సేవ అధికారి సమస్త మరియు సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ గారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులు చట్టం దృష్టిలో అందరు సమానం అని వారికి 2017 సవర్ల చట్టం అండగా ఉంటుందని తెలియజేసారు. హెచ్.ఐ.వి ఎయిడ్స్ నిర్మూలన లో హెచ్ఐవి బాధితులకు అందించే సేవలు ఎంతో ప్రాముఖ్యత ఇస్తాయి అని హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచి ప్రభుత్వం అందించే సేవలను వాటి ప్రాధాన్యత వివరించాలని చెప్పారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్స్ రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హెచ్ ఐ వి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియచేసారు. జిల్లా ప్రోగ్రాం అధికారి భాస్కర్ గారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి 95 :95: 95 ద్వారా ఒక ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ రూపొందించి హెచ్ఐవి బాధితులకు మరియు హెచ్ఐవి బారిన పడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు, సేవలు,అందిస్తుందని తెలిపారు, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావిద్రనాథ్ గారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి మరియు

-2లో

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి: ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాంధీ పార్కులో కౌన్సిలర్లు, పారిశుద్ధ్య అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడు తూ ప్రొద్దుటూరు పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉన్నదని, దీని మూలంగా ప్రజలకు విశజ్వరాలు, అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉందని, పారిశుద్ధ్యం మెరుగుపరచడమే కాకుండా ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నదే మన అందరి ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రధాన కాలువల్లో ప్రతిరోజు అయల్‌బాల్స్, వేస్ట్ ఆయిల్ వేయడమే కాకుండా అన్ని వార్డులలో కాలువలను ఏ రోజుకు ఆరోజు శుభ్రం చేయాలని సూచించారు. పట్టణంలో దోమలు విపరీతంగా ఉన్నాయని, దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ ప్రజలకు ప్రధానంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మేలు చేసే విశయంలో అందరు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మెన్ జింకా విజయలక్ష్మి, కమీషనర్ వెంకటరమణయ్య, కౌన్సిలర్లు, శానిటేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి సంక్షేమం

విశాలాంధ్ర – రాజంపేట: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితోనే జరిగిందని వైయస్సార్ సిపి నాయకులు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, ఆకేపాటి మురలి రెడ్డిలు అన్నారు. శుక్రవారం రాజంపేట మండల పరిధిలోని పోలి గ్రామంలో వై ఏ.పి.నీడ్స్ జగనన్న కార్యక్రమానికి ఆకే పాటి అనిల్ కుమార్ రెడ్డి, ఆకేపాటి మురలి రెడ్డిలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు, జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను సచివాలయ సిబ్బంది వివరించారు . అనంతరం వైఎస్ఆర్‌పి జెండాను ఆవిష్కరించి ప్రభుత్వం అందించిన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ సీపీ నాయకులు మందరం గంగిరెడ్డి, పోలి మురళి రెడ్డి , కమలాకర్, దాసరి పెంచల య్య గురుమూర్తి సుబ్బరాజు నాగేశ్వర్రెడ్డి, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇరు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్ జలవివాదం ఎన్నికల వరకైతే ఏమి ఉండదు. ఇది కాస్త ముదిరి పాకానపడి ప్రాంతీయతత్వం మరల తిరిగి రగిలితే, ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇబ్బంది కలిగే వివాదాస్పద అంశంగా మారుతుందని సంఘ సేవకులు సలావుద్దీన్ పేర్కొన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజలు జలవివాదములో చిక్కుకొని ఇబ్బందులకు గురి కాకుండ కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 4వ తేదీ నుండి జరుగునున్న పార్లమెంట్ సమావేశంలో వివాద తెరకు కృషి చేయాలన్నారు.

30 మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర – కమలాపురం : మండలంలోని సి. రాజు పాలెం గ్రామంలో 30 మరుగు దొడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు మండల కన్వీనర్ ఉత్తమరెడ్డి డీసీసీ బ్యాంక్ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి సర్పంచ్ రాజా రెడ్డిలు వారి చేతుల భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందే వారు మాట్లాడుతూ భారతి సిమెంట్ పరిశ్రమ వారి అధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి సురేష్ యాదవ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి) నిర్మూలనకు హెచ్ ఐ వి పరీక్ష చాలా కీలకం అని ప్రతి ఒక్కరూ గర్భవతి పరీక్ష చేయించు కోవడం ద్వారా భవిష్యత్ తరాల వారికి ఈ వ్యాప్తి రాకుండా చేయగలం అని తెలిపారు. కండోమ్ ఉపయోగాలను, హెచ్ఐవి వ్యాధి పట్ల అవగాహన తో పాటు ఇతరులతో చర్చించే ఆలోచనలు ద్వారా భాగస్వాములు అవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మానికి రిమ్స్ మెడికల్ కాలేజీ విభాగము హెచ్వోడి విభాగం మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీ సుశీల గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్దేశించిన హెచ్ఐవి నిర్మూలన ప్రతిజ్ఞ డిస్ట్రిక్ సూపర్వైజర్ ప్రసాద్ గారు చేయించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మరియు స్వచ్ఛంద సంస్థలు. టిఐఎన్‌జిఓ ప్రజాప్రతినిధులు పాజిటివ్ నెట్వర్క్ ఆర్ట్ సెంటర్స్, వైఆర్‌జి కేర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు మరియు విజయవంతం చేయడం జరిగింది.

పీజీ ప్రవేశ అభ్యర్థులకు రెండోదశ కౌన్సిలింగ్ నిర్వహించండి

ఉపముఖ్యమంత్రి ఎస్.బి అంజద్ బాషను కోరిన రూట

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పీజీ ఉర్దూ ప్రవేశ అభ్యర్థులకు రెండోదశ కౌన్సిలింగ్ నిర్వ హించాలని కేవలం మొదటి దశ కౌన్సిలింగ్ మాత్రమే నిర్వహించడం వల్ల చాలామంది అభ్యర్థులు ప్రవేశం పొందలేక పోయారని వెంటనే రెండో దశ ప్రవేశ కౌన్సిలింగ్ నిర్వహించాలని రూట లెక్చరర్స్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వసీవుల్లా బక్తియారి సాహెబ్ శుక్రవారం ఉదయం కడప క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాషను కోరారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ ఉన్నత విద్యాశాఖ మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డి కు ఫోన్ ద్వారా సమస్యను వివరించి రెండో దశ కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు. ఉన్నత విద్యాశాఖ మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్ర రెడ్డి స్పందిస్తూ పీజీ ప్రవేశ అభ్యర్థులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాంను ఉర్దూ మీడియంలో కూడా నిర్వహించాలని సమగ్రశిక్ష ఎస్‌పిడి బి శ్రీనివాసరావుకు ఉపముఖ్య మంత్రి ఫోన్ ద్వారా ఆదేశించగా త్వరలోనే నిర్వహి స్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూట వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్లా, సమన్వయకర్త ముహమ్మద్ అయుబ్ , నాయకులు డాక్టర్ అంజద్ అలి, డాక్టర్ ఖాజాపీర్ పాల్గొన్నారు.

సాయినాథ్ శర్మకు మద్దతు ప్రకటించిన మొయిళ్ళ చెరువు వాసులు

విశాలాంధ్ర – కమలాపురం : నగరంలోని అయ్య ప్ప స్వామి ఆలయ సమీపంలో ప్రజా సేవకుడు సాయినాథ్ శర్మ నివాసంలో నియోజక వర్గం కేంద్ర పరిధిలోని పల్లె మండలం మొయిళ్ళ చెరువు గ్రామా నికి చెందిన వాసులు తమ మద్దతు తెలిపేందుకు సాయినాథ్ శర్మను కలిశారు. ఈ సందర్భంగా మద్దతుదారులు. మాట్లాడుతూ పేదల పెన్నిదైన మీ నాయకత్వమేమాకు కావాలి అన్నారు. కమలాపురం నియోజకవర్గం లో పేదల పెన్నిధిగా నిరుపేదల సేవకుడిగా ప్రజాభిమానం పొందిన మీ నాయకత్వమే మాలాంటి సామాన్య ప్రజానీకానికి అవసరమని మొయిళ్ళ చెరువుగ్రామానికి చెందిన నాయకులు కమలాపురం నియోజకవర్గ ప్రజా సేవకుడు నాయకుడు సాయినాథ్ శర్మ తో అన్నారు. తిరుమల రెడ్డి సుధాకర్ రెడ్డి సాయినాథ్ శర్మ ను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు కమలాపురం లోని ఆయన నివాసం లో శుక్రవారం ఉదయం అడవి చేర్లోపల్లి సర్పంచ్ నారాయణ రెడ్డి, బుసిరెడ్డి పల్లె గ్రామ నాయకులు రామచంద్రా రెడ్డి శివానం ద రెడ్డి లతో ఆయనను కలిసి మద్దతు ప్రకటిం చారు. కమలాపురం నియోజకవర్గం లో ప్రజలకు నిస్వార్థ సేవలు చేస్తూ ప్రజలను రాజకీయ నిర్ణయానికి మా మద్దతు సంపూర్ణంగా ఉంటుం దన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సాయినాథ్ శర్మతో కలిసి సంపూర్ణంగా పనిచేస్తామని ప్రకటిం చారు. స్వతంత్ర అభ్యర్థిగా తమ నాయకుడు పోటీ చేస్తే అఖండ మెజార్టీతో తమ నాయకుని గెలిపిస్తా మని ఆశాభావం వ్యక్తపరిచారు. త్వరలో మరింత మంది మద్దతు దారులతో కలిసి గ్రామానికి ఆహ్వాని స్తామని వివరించారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో అభిమా నంతో మద్దతు ప్రకటించిన నాయకుల ప్రజల అభీష్టానికి అనుగుణంగా పనిచేసి ఎల్లప్పుడికి వారికి విశ్వాసం గా ఉంటానన్నారు. అంతకుముందే ఆ నాయకుడికి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

కళాశాల సమయానికి బస్సులను నడపాలి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండలం నుండి రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు, గవర్నమెంట్ ఐటిఐ, జూనియర్ కళాశాల లకు వెళ్ళే విద్యార్థిని విద్యార్థుల కోసం కళాశాల టైం సాయంత్రం 5–10 నుండి 5–30 వరకు పొడిగించి బస్సులను అందుబాటులో నడపాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, సభ్యులు వంశీకృష్ణ, రోహిత్, సునీల్ తదితరులు రాజంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ గుండాల రమణయ్య కు వినతిపత్రం అందజేశామని బాలసుబ్రమణ్యం తెలిపారు.డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారన్నారు.

చంద్రబాబుతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న గంటా నరహరి

విశాలాంధ్ర –రాజంపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుతో కలిసి రాజంపేట టిడిపి నాయకులు గంటా నరహరి శుక్రవారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాల ఇంచార్జ్‌లు మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

నేడు జనసేన పార్టీలో చేరనున్న యల్లటూరు

విశాలాంధ్ర –రాజంపేట: ప్రభుత్వ ఉద్యోగిగా డిఆర్‌డిఏలో ఉన్నతమైన హోదాలో పనిచేసిన ఎల్లటూరు శ్రీనివాసరాజు జనసేన పార్టీ సిద్ధాంతా లకు ఆకర్షతులై ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో రాజకీయ ప్రవేశం చేసి గత కొన్ని రోజులుగా రాజంపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి విస్తృత కార్యక్రమాలను చేపడు తున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలలో జనసేన పార్టీలో ఉన్నటువంటి నాయకులను ఏకతాటిపైకి తీసుకువస్తూనే ప్రజలతో మమేకమవుతూ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజలకు వివరిస్తున్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో అన్ని వర్గాల ప్రజలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు.

నేడు జనసేన పార్టీలో చేరనున్న ఎల్లటూరు: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో శనివారం మంగళగిరిలో జనసేన పార్టీలో ఎల్లటూ రు శ్రీనివాసరాజు చేరుతున్నట్లు ఆయన వర్గీయులు తెలిపారు. ప్రత్యక్షంగా పార్టీలోకి చేరుతున్న సందర్భంగా రాజంపేట నుండి భారీ వాహనాలతో మంగళగిరికి వెళ్లేందుకు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.

ఎన్నికల కమీషన్ క్యాంపులో పాల్గొనండి

నేడు, రేపు పోలింగ్ కేంద్రాల వద్ద క్యాంపులు

శ్రేణులకు 'భూపేష్' సూచన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్ములమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో శని, ఆదివారా లలో ఎన్ని కల కమీషన్ నిర్వహించే ప్రత్యేక క్యాంపులలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు సదరు ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయో లేవో సరిచూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు లేనట్లు గుర్తిస్తే వెంటనే అలాంటి వారికి దరఖాస్తు నమోదు చేయాలని ఆయన సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా చేర్పే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల కమీషన్ పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద ఈ క్యాంపులను నిర్వహిస్తోందని వివరించారు.

వేతనాల కోసం సెక్యూరిటీ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర- గాలివీడు: మండలం లోని తూము కుంట సోలా ర్ పవర్ ప్రాజెక్టులో సెక్యూరిటీ గార్డులు శుక్రవారం వేతనాల కోసం ధర్నా చేశారు. సోలార్ పవర్ ప్లాంట్ నందు సెక్యూరిటీలుగా తాము దాదాపు 7 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని కానీ నెలవారి సక్రమంగా వేతనాలను, బోనస్ కానీ ఇవ్వడం లేదని ఆరోపించారు. గతంలో సెక్యూరిటీ ఏజెన్సీ వారు ప్రతినెల నెలవారీ వేతనంతో పాటు అలావెన్స్ కూడా అందజేసేవారని తెలిపారు. కానీ గత ఐదు సంవత్సరాల నుంచి ఒక సెక్యూరిటీ సర్వీసెస్ వారు వేతనాలను సకాలంలో ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు .మేము కేవలం నెలవారి వచ్చే వేతనాలతోనే జీవనం సాగిస్తున్నామని ప్రతినెల ధర్నా చేస్తే తప్ప వేతనాలు ఇవ్వడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తాము వేతనాలను సకాలంలో ఇవ్వాలని ప్రశ్నిస్తే తమపై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. మీకు వేతనాలు ఇవ్వము మీకు ఇష్టమున్న వారితో చెప్పుకో పొండి అని యాజమా న్యం మమ్మలను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఒక్కొక్క సెక్యూరిటీ కార్మికుడు నుంచి ప్రతినెల 4వేలు మేర యాజమాన్యం తీసుకుంటున్నదని ఆరోపించారు.

గిరిజన యువతి యువకులకు గ్రూప్–2 నందు ఉచిత కోచింగ్

విశాలాంధ్ర-రాయచోటి: గిరిజన యువతి యువకులకు తిరుపతిలో ప్రముఖ పేరెన్నిక గల కోచింగ్ సెంటర్ ద్వారా గ్రూప్-2 నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ అబ్బులోము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు ఐటిడిఎ (యానాదు లు) నెల్లూరు కార్యాలయపు ప్రాజెక్టు పరిధిలోని నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య మరియు వైఎస్ఆర్ కడప జిల్లాలలోని నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు తిరుపతి పట్టణంలోని ప్రముఖ పేరెన్నికగల కోచింగ్ సెంటర్ ద్వారా గ్రూప్-2 నందు ఉచిత భోజన వసతితో కూడిన కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున పై తెలిపిన జిల్లాలలోని నిరుద్యోగ యువతీ యువకులు గ్రూప్-2 నందు శిక్షణ తీసుకో నుటకు 5-12-2023 వ తేదీలోగా ఆయా జిల్లాలలోని డీఎస్ టి డబ్ల్యు, మరియు ఈవో, డిటిడబ్ల్యు ఓ వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల న్నారు. అభ్యర్థులు విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, నకళ్ళను దరఖాస్తు నందు జతపరచాలన్నారు. ఇతర వివరములకు ఎం.బాలాజీ, సెంటర్ మేనేజర్, సెల్ నెంబర్ 8187899877 ను సంప్రదించాలన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-బద్వేల్ : ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే తిరిగి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే మన రాష్ట్రం అభివృద్ధి జరిగి పదిమందికి ఉద్యోగాలతో పాటు ఉపాధి దొరుకుతుందని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చరవాణిలో విశాలాంధ్ర విలేఖరితో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టు దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని కులాలను మతాలను సమపాళ్లలో చూసి అందర్నీ అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. 2024 సంవత్సరంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేల్ నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డిల సారథ్యంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి రోశన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకి కానుకగ ఇస్తామని జోస్యం చెప్పారు.

నేటి నుంచి సిద్దేశ్వర స్వామి ఆలయ 30 వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని మదన గోపాలపురం పంచాయతీలోని ఇందిరమ్మ కాలనీలో వెలసిన సిద్ధులయ్య గుట్ట సిద్దేశ్వర స్వామి ఆలయ 30 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నుంచి ఈనెల 4 వతేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మేడా జానకి రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా రెండవ తేదీ కలశ స్థాపన, ధ్వజారోహణం, తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారిచే హరికథా కార్యక్రమాలు, రాత్రి 8 గంటలకు రామాంజనేయ యుద్ధం, సత్య హరిచంద్ర నాటక ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ, మానవహారం

విశాలాంధ్ర -వీరబల్లి : ఎయిడ్స్ అంటే అంటువ్యాధి కాదని అది కేవలం అంటించుకునే వ్యాధి అని వీరబల్లి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి రఘురామయ్య తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆయన కళాశాల లెక్చరర్స్, విద్యార్థులతో కలిసి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక జూనియర్ కళాశాల నుండి వీరబల్లి బస్టాండ్ వరకు ప్లే కార్డులు చేత బూని నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం గా ఏర్పడ్డారు ఈ సందర్భంగా రఘురామయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది కేవలం అంటించుకునే వ్యాధి అని ఒకరితో ఒకరు కలిస్తే ఒక సిరంజి మరొకరికి వాడటం వలన, ఒకరి రక్తం మరొకరికి ఎక్కించుకోవడం వలన, ఒకరికి వాడిన బ్లేడు మరొకరికి వాడడం వలన మాత్రమే సంక్రమిస్తుందని తెలిపారు అంతేగాని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో కలిసి జీవించడం వలన గాని షేక్ అండ్ ఇవ్వడం వలన గాని సంక్రమించదని తెలిపారు అంతేకాకుండా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను అంటరాని వాడిగా చూడకూడదని తెలిపారు. ఈ వ్యాధికి కేవలం మందులు సరైన బలవర్ధకమైన పోషక విలువలు గల ఆహారం తీసుకోవడం వలన వారి ఆయుష్షు పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్. శ్యామసుందర్ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

3న కడపలో నారి శక్తి సమ్మేళనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : స్థానిక వైష్ణవి కళాశాల నందు డిశంబరు 3 వ తేది ఆదివారం కడప లోని తిరుపతి రోడ్డు చిన్మయ మిషన్ శ్రీ లలితా పంచాయతన దేవాలయం నందు జరుగు నారీ సమ్మేళన సమావేశంపై విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా నారీ శక్తి సమ్మేళన మహిళా కన్వీనర్ గంటా గురు లక్ష్మి మాట్లాడుతూ వేల సంవత్సరాల నాటినుండి భారతదేశ స్త్రీ ఖ్యాతి దేదీప్యమానంగా వెలుగొంది. ప్రాచీన మధ్యకాలం నుండి కూడా అన్ని రంగాల్లో సమర్థురాలై, కుటుంబ, సమాజ నిర్మాణంలో విశేష సహకారం అందించింది.తన అపారమైన శక్తి యుక్తులతో కుటిల దేశ వ్యతిరేక రాజులబారి నుండి రాజ్యాలను, ప్రజలను కాపాడిందని,సాహిత్యంలో, నాట్యములో, పాండిత్యంలో, సమాజసేవలో, నాయకత్వంలో, ఆర్థిక రంగంలో భారత స్త్రీ ప్రపంచంలోని ఇతర స్త్రీల కంటే అత్యున్నత స్థాయిలో ప్రతిభ కనబరిచి యావత్ ప్రపంచానికే దిక్సూచిగా నిలిచిందని ఆమె తెలియ జేశారు. ఈ సందర్భంగా వైష్ణవి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రెడ్డిచెర్ల. కళ్యాణి గారు మాట్లాడుతూ కుటుంబంలో మొదటి గురువు తల్లి కావున తల్లి తన బిడ్డలకు, సమాజానికి మంచి విలువలు నేర్పి, ఉత్తమమైన సమాజాన్ని నిర్మాణం చేయడంలో తల్లి యొక్క పాత్ర గణనీయమైనదని కాబట్టి ఈ యొక్క నారీ సమ్మేళన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నారీమణులు హాజరై జయప్రదం చేయగలరని ఈ క్రమంలోనే మహిళల సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడానికి నేటి భారతదేశంలో స్త్రీలు ఎదుర్కొంటున్న వివక్ష నుండి బయటపడేలా వారిని చైతన్యవంతులుగా చేయడం కోసం వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన మహిళలు మనకు మార్గ నిర్దేశం కావున ప్రతి ఒక్కరూ హాజరుకావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి. ఉమాదేవి కలువ రామలక్ష్మి ,టి. రాణి రత్నప్రభ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటింగ్ ఇవిఎం, వివి ప్యాట్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఓటింగ్ యంత్రాలు ఇవిఎం, వివి ప్యాట్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహశీల్దార్ బి రామమోహన్ కోరారు. అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ గిరీష అదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం తహశీల్దారు కార్యాల యంలోని ఇవిఎం,వివి ప్యాట్ ప్రదర్శన కేంద్రంలో ఏర్పాటు చేసి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కంపార్ట్మెంట్ లోనికి వెళ్లే సరికి మీప్రిసైడింగ్ ఆఫీసర్ మీ బ్యాలెట్ ను సిద్ధంగా ఉంచుతారన్నారు. మీరు బటన్ నొక్కినప్పుడు శబ్దం రాకపోయినా, బ్యాలెట్ కాగితం రాకపోయినా వెంటనే ప్రిసైడింగ్ ఆఫీసర్ దృష్టికి తీసుకుపోవాలన్నారు. బ్యాలెట్ కాగితమును ఓటర్లకు ఇవ్వరన్నారు.మీరు యంత్రం ద్వారా గ్లాస్ పైన మాత్రమే చూడాలన్నారు. అభ్యర్థి పేరు గుర్తు ఎదురుగా నీలిరంగు (బ్లూ)బటన్ నొక్కిన వెంటనే అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గ్రీన్ లైట్ వెలుగుతోం దన్నారు. ఓటర్లు ఎంచుకున్న అభ్యర్థి సీరియల్ నెంబర్, పేరు గుర్తుతో ఒక బ్యాలెట్ కాగితం ముద్రించి చూపుతుందన్నారు. బ్యాలెట్ కాగితం 7 సెకండ్లు మాత్రమే కనపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి ఎ.శిద్దేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డిటి మానస, సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు పెనుగొండ సుబ్బరాయుడు, కిరణ్ కుమార్, టిడిపి, వైసిపి, బిజెపి, సిపిఐ ఎంఎల్, పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు సుండుపల్లె విద్యార్థులు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని తొమ్మిదవ తరగతి కి చెందిన నలుగురు,ఏడవ తరగతి కి చెందిన ఒక విద్యార్థి రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాధా రాణి,రవీంద్రరాజు తెలిపారు. వేంపల్లె బాలుర పాఠశాలలో జరిగిన హ్యాండ్ బాల్ అసోసియేషన్ పోటీలలో సుండుపల్లె ఉన్నత పాటశాల కు చెందిన జాహ్నవి,సన, హేమంత్ జిల్లా జట్టుకు ఎంపిక కాగా అదే జట్టులో స్టాండ్ బైగా రాజు, స్వాతి లు ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపికయ్యా రని తెలిపారు. ఈనెల 9,10తేదీలలో గుంటూరు జిల్లా తెనాలిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులను తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు.తమ పాటశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినంద నీయమని విద్యార్థులను,ఫిజికల్ డైరెక్టర్ లను అభినందించారు.

జగన్మోహన్ రెడ్డి మాటలు నీటి మీద బుడగలు : టీడీపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రానికి పట్టిన శని ఎప్పుడు పోతుందని ఇదే రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నాడు రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రమేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బంగ్లాపెంట నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ. గత ఐదేళ్ల టిడిపి పాలనలో పేద మధ్యతరగతి భారంపడేలా ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. జగన్ పరిపాలనలో విద్యుత్ చార్జీలు ప్రజల నడ్డి విరిచిందన్నారు ప్రజా ఆదాయాన్ని పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకులు అరెస్టుపై దృష్టి పెట్టిందన్నారు పన్నులతో వీర బాదుడు బాదుతూ ఖజానా నింపుకుంటుందన్నారు అక్కడ నుండి లూటీ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి ఫరూక్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు న్యాజ్, ధన తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి వైసీపీకే సాధ్యం

విశాలాంధ్ర-అట్లూరు : ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేస్తూ ఆర్థికవంతులుగా తీర్చిదిద్దారని వైసీపీ మండలం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య అన్నారు. అట్లూరు ఎంపీపీ కార్యాలయంలో విశాలాంధ్ర విలేకరితో మాట్లాడు తూ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కు తుందన్నారు. లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించా రని ఆయన గుర్తు చేశారు. మండలంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం విజయవంతంగ పూర్తి చేసినం దుకు నాయకులకు పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

లోకల్ జాబ్స్ వెబ్ సైట్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాయచోటి: లోకల్ జాబ్స్ వెబ్ సైట్ ను ఘనంగా లంచ్ చేసిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి , రాయలసీమ జోన్ కామండో ఎస్పి మహేష్ కుమార్ ఆవిష్కరించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెబ్ సైట్ నిర్వాహకులు వినయ్ కుమార్ తెలిపారు . వినయ్ కుమార్ మాట్లాడుతూ వెబ్ సైట్ నీ పూర్తిగా నిరుద్యోగుల కోసం ఉచితంగా ఉపాధి కల్పన పొందే అందుకు ఎంతగానో పడుతుందన్నారు . నైపుణ్యం గేల ఉద్యోగుల కొరకు వెతుకుతున్న సంస్థలకు మరియు తగిన ఉపాధి కోసం వెతుకుతున్న నిరుద్యోగులకు వేదికగా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. ఈ వెబ్ సైట్ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు వినయ్ కుమార్ తెలిపారు .తెలంగాణ రాష్ట్ర వెబ్ సైట్ నిర్వాహకులు శ్రీరామ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోని అన్ని జిల్లాల్లో ఉండే నిరుద్యోగుల విద్యార్థులు ఈ యొక్క వెబ్ సైట్ ను సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు

NOTIFICATION KEPT IN ABEYANCE

Medical Edication Department

Principal,Govt.Medical College, Kadapa

Notification No. 01/2023, Dated 30.11.2023 of Medical Education Department, Kadapa for Appointment of Certain Posts in Health institutions on Contract/outsourcing basis issued vide Roc.No. 7963/DME-Combined Notication/GMC/KDP/2023 Dated 01.12.2023 dated 28.11.2023 and published in the press on 30.11.2023 is kept in Abeyance on Adminstrative Grounds. The fresh Notification will be issued shortly.

Sd/- ADME/ PRINCIPAL,
Govt. Medical College, Kadapa

అభివృద్ధి పనులపై చైర్మన్ సమీక్ష

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ది పనులపై శుక్రవారం చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి సంబందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా పారిశుధ్యంపై చైర్మన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పారిశుధ్యం నిర్వహణ అధ్వాన్నంగా ఉందని వస్తున్న విమర్శల నేపథ్యంలో చైర్మన్ వారికి హితబోధ చేశారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉన్న చోట్ల బ్లీచింగ్ పౌడర్ చల్లడం మురుగు ఉన్న ప్రాంతాల్లో ద్రావకాలు వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో కమీషనర్ పగడాల జగన్నాథ్, ఏఈ సురేష్‌బాబు, ఆర్ఓ గంగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని నంద్యాల రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి డాక్టర్ కరీముల్లా ఆధ్వర్యంలో సిబ్బంది డిగ్రీ కాలేజీ విద్యార్థులు హైస్కూల్ విద్యార్థులు ర్యాలీగా డిసెంబర్ ఒకటి ఎయిడ్స్ డే సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి నిర్మూల నకు చేయి చేయి కలుపుదాం అంటూ ఎయిడ్స్ పై విద్యార్థులకు మరియు సమాజానికి అవగాహన కల్పిస్తూ శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్ చేరుకొని విద్యార్థులు రౌండింగ్ చేసి ఎయిడ్స్ను నివారించే విధంగా నినాదాలతో అవగాహన కల్పించడం జరిగింది. 1988 నుంచి ప్రతి ఏటా డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ డేగా జరపాలని డబ్ల్యూహెచ్వో అన్నీదేశాలకు పిలుపునిచ్చింది. ఆ రోజున ప్రజలందరికీ ఎయిడ్స్ పై అవగాహన కల్పించి ఈ వ్యాధితో పోరాడుతున్న రోగులకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరిముల్లా ,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి , డాక్టర్ కె సునీత, ఎం వి ప్రసాద్, గంగాధర్ గౌడ్, హాస్పిటల్ సిబ్బంది.అయ్యవారురెడ్డి, కృష్ణారెడ్డి, హై స్కూల్ హెచ్ఎం రమాదేవి, ఎం మునయ్య,జి రామ్మోహన్, కే ఆనందరావు, సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

నగర కమిషనర్ కలిసిన సేవా నాయకులు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతీలో నూతనంగా కమీషనర్ గా భాద్యతలు చేపట్టిన దండే రాముదుని శుక్రవారం సేవా నాయకులు రెడ్డి సురేష్ ,మదర్ థెరిసా చారిటబుల్ చైర్మన్ విజయ్ కుమార్ మన ఊరు సేవ సమితి చైర్మన్ శీలం శ్రీనివాసులు మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలాపురం నగరంలో ఉన్నటువంటి విపరీతమైన దోమల బెడద మరియు శానిటేషన్ సంబంధించిన విషయాలను నగర కమిషనర్ కు తెలియజేశారు. సానుకూలంగా కమిషనర్ స్పందించి ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రతి సమస్యను పరిష్కరిం చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని వారుకీ హామీ ఇచ్చారన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కడప రూరల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిదిలోని 4వ వార్డు పరిధిలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన సియోనుపురం, ఫైర్‌స్టేషన్ తదితర ప్రాంతాలను కలియతిరిగారు. ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలరు పార్నపల్లె కిశోర్ పాల్గొన్నారు.

విద్యను అంగడి సరుకుగా మార్చిన పాలక ప్రభుత్వాలు

విశాలాంధ్ర-రాయచోటి: విద్యార్థులకు యువతకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక విద్యను అంగడి సరుకుగా పాలక ప్రభుత్వాలు మార్చారని పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న, పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్‌ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడియస్ యు ఉమ్మడి అన్నమయ్య,కడప జిల్లాల 4వ మహాసభలో రెండువ రోజు ఎన్జీవో హెూంలో ప్రతి నిధులు సమావేశం జరిగింది.ఈ సందర్బంగా పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న,పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వినోద్ లు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నూతనంగా ఏర్పడిన తర్వాత పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలసిన ప్రజాప్రతి నిధుల్లే జాబ్ మేళా పేరుతో ప్రైవేట్ కంపెనీలు ఉద్యోగాలతో ఒప్పందం కుదుర్చుకొని ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా బయట ప్రాంతాలకు అవి కూడా తాత్కాలికంగా ఉద్యోగాలు మాత్రమే అని, అతి తక్కువ జీతాలతో ఉద్యోగాలు కల్పిస్తున్నారని, వాటిలో కూడా యువత పని చేయకుండా వెనక్కి వస్తున్నారన్నారు.ఈ ప్రాంతంలో ప్రతి ఏటా డిగ్రీ,ఐటిఐలు కోర్సులు పూర్తి చేసి బయటికి వస్తున్నారని, స్థానికంగా సరైన ఉద్యోగాలు లేక విద్యార్థులు, యువత బయట దేశాలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. పారిశ్రామికంగా ఇక్కడ ఈ ప్రాంతంలో అనేక వనరు లు ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు ఎందుకు పరిశ్ర మలు తీసుకు రావడంలో వెనకడుగు వేస్తున్నారుని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో డిగ్రీ, పీజీ, ఇంజనీ రింగ్, డిప్లమో పూర్తి చేసుకున్న వేలాది మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం బయటికి వస్తున్నారని, కానీ ఈ ప్రాంతం లో 10మందికి కూడా ఉపాధి కల్పించే పరిశ్రమలు లేవన్నారు. ఇప్పటికైనా అలోచించి ఇక్కడ దొరికే ఖనిజా సంపద ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పిడిఎస్ యు ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాల నూతన కరవర్గం ఏకగ్రీవంగా 11మందితో ఎన్నుకోవడం జరిగింది. పిడియస్ యు జిల్లా అధ్యక్షుడిగా ఎన్.నాగేశ్వర,పిడియస్ యు కార్యదర్శిగా శ్రీనివాస్ యాదవ్, పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శిగా జి.గణేష్,పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్.పృధ్వి,పిడిఎస్ యు జిల్లా కోశాధికారిగా వాసుదేవ నాయక్, పిడిఎస్ యు జిల్లా కార్యవర్గ సభ్యులుగా బాబు,నాగన్న, విశ్వనాథ్, నిరంజన్, హరి,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

వికశిత్ భారత్ సంకల్ప యాత్ర లో హెల్త్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-రామాపురం: వికశిత్ భారత్ సంకల్ప యాత్రలో హెల్త్ కార్డులు గ్యాస్ లను ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి వినోద్ కుమార్. ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూస్టర్ సివి సుబ్బారెడ్డి లు పంపిణీ చేశారు.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రామాపురం మండలం లోని హసనా పురం. రాచపల్లి. గ్రామంలోని సచివాలయంలో ఎమ్.పి.డి.ఓ హైదర్ వల్లి అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అభివృద్ధి పై వికశిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో లబ్ధిదారులకు వివరించారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన హెల్త్ కార్డ్స్ పంపిణీ చేశారు. దేశంలోనే అతి పెద్ద ఇన్సూరెన్స్ పథకం పి.ఎమ్.జె.ఏ. వై అని ఈ ఇన్సూరెన్స్ వల్ల ప్రతీ కుటుంబానికి ఐదు లక్షల భీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరము నిర్వహించి 200 మందికి చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. మరియు క్షయ వ్యాధి స్క్రీనింగ్ లో అనుమానితులను 20 మందిని పరీక్షల నిమిత్తం రెఫర్ చేశామన్నారు. టి.బి.ముక్త్ భారత్ లో క్షయ రోగులకు పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా ఇస్తామని చికిత్స కాలం లో మంచి పౌష్టికాహారం నిమిత్తం రోగికి రూ 500 వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మరియు దాతల సహకారముతో టి.బి.రోగుల ను దత్తత తీసుకోవడం జరుగుతుం దని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఆంజనేయులు. వెంకటరెడ్డి. వైద్యాధికారి వినోద్ కుమార్ ఈ.ఓ. పి ఆర్ డి ఉషారాణి అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

లైసెన్స్ లేని ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-రామాపురం: కర్నూలు- చిత్తూరు40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గంగినేర్ రోడ్డు సమీపంలో ఎలాంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా తిరుగుతున్న ట్రాక్టర్ ను శుక్రవారం రాయచోటి బ్రేక్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు సీజ్ చేసి రామాపురం పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ39 టీజడ్ 2867.ఏపీ 39 యుఏ 2748 నెంబర్ గల ట్రాక్టర్ ట్యలీతో వంగిమల నుంచి రాయచోటి వైపు ఎలాంటి పర్మిట్ లేకుండా వెళ్తుతుండగా జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ట్రాక్టర్ పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఈక్రాప్ నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - కమలాపురం : మండల వ్యవసాయ అధికారిని సరస్వతి సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పంట ఈ క్రాప్ నమోదు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు తప్పనిసరి నమోదు చూసు కోవాలని ఆయన రైతులను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని దేవరాజుపల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామా లలో రభి ఈక్రాప్ నమోదు పక్రియను. పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహా య వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీ నుంచి ఈ క్రాప్ నమోదు ప్రారంభం అయినది.ప్రస్తుతం కమలాపురం మండలం నందు రభి సీజన్లో బుడ్డ శనగ 1406 హెక్టర్స్‌లో, మినుము 1500 హెక్టర్స్ లో ,పెసర 20 హెక్టర్స్ లో , వేరుశనగ 250 హెక్టర్స్ లో , నువ్వులు 10 హెక్టర్స్ లో పంటలను సాగు చేయడం జరిగినది. ఈ రబీ సీజన్ నందు పంట వేసిన ప్రతి రైతు మీ పరిధిలోని రైతు భరోసా కేంద్రంను సంప్రదించి ఈక్రాప్ నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ క్రాప్ నమోదు చేసుకోవడం వలన రైతులకు పంటల బీమా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ పంట రుణాలు,కనీస మద్దతుధరకు పంట కొనుగోళ్ల,అనేక పథకాలను ఈక్రాప్ అనుసంధానం చేయడం వలన రైతులు తప్పని సరిగా వేసిన పైరు ను ఈక్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ చేసుకున్న తర్వాత రైతులు ఈ కేవైసీ కూడా చేసుకుంటేనే ఈ క్రాప్ నమోదు పూర్తి అవుతుంది అని తెలిపారు. అలాగే కొత్తగా సాగు చేసిన ఉద్యాన పంటలను కూడా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి పి. దస్తగిరి గ్రామ వ్యవసాయ సహాయకులు మంజుల, బాబు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ట్రిబుల్‌ఐటీ సంచాలకులుగా కుమారస్వామిగుప్తా

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఇడుపులపాయ ట్రిబుల్‌ఐటీ కళాశాల సంచాలకులుగా కుమార్‌స్వామిగుప్తాత నియమితులయ్యారు. ఆ మేరకు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ జెఎన్‌టీయు ప్రొఫెసరుగా పనిచేస్తున్న గుప్తా పదోన్ననతిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ జిల్లా బి మఠంకు చెందిన తాను సొంత జిల్లాలకు రావడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ట్రిబుల్ ఐటీ కళాశాల అఅభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గుప్తాకు ఘనస్వాగతం పలికిన వారిలో ఏవో గంగిరెడ్డి, అకడమిక్ డీన్ రత్నకుమారి, పిఆర్ఓ తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

రైల్వే ప్రాజెక్టు పనులను పునః ప్రారంభించండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పునరాలోచించి కడప-రాయచోటి-బెంగుళూరు రైల్వే ప్రాజెక్టు పనులు పునఃప్రారంభించాలని రాయచోటి మండలం లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. కడప -పెండ్లిమర్రి- ఇడుపుల పాయ- రాయ చోటి- వాయల్పాడు- మదనపల్లి- బెంగు ళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరం పూర్తి చేయడానికి బాధ్యత తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే కడప-బెంగుళూరు రైల్వే లైన్ నిర్మాణానికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని పార్లమెంట్ సమావేశాల్లో కడప, రాజంపేట పార్లమెంట్ సభ్యులు నాయకత్వం తీసుకొని రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులందరితో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడానికి, నిధులు సాధించడానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అయ్యప్ప మాలదారులకు అన్నదానం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని తిమ్మసముద్రం దేవలాల మిట్ట అయ్యప్ప స్వామి మలాదారులకు శుక్రవారం వెంకటరామరాజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ శివ శంకర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు 41 రోజులపాటు ఏర్పాటు చేయడం విశేషం మండల కేంద్రం తో పాటు చుట్టుపక్కల దగ్గరగా ఉన్న అయ్యప్ప స్వామి మాలాదారులు ప్రతిరోజు శివాలయం దగ్గరకు వచ్చి భిక్ష చేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మారాదారులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వివేకానంద విద్యార్థులు

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు స్థానిక వివేకానంద పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంటు రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ వేంపల్లెలో జరిగిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు.బాలుర విభాగంలో ఓంకార్, బాలికల విభాగంలో లలిత, మహిత, లోహితలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారను. ఈ నెల 8,9వ తేదీలల్లో గుంటూరులో జరిగే పోటీలకు హాజరవుతారని, అక్కడ కూడా ప్రతిభ చూపుతారని ఆయన ఆకాంక్షించారు విద్యార్థుల ఎంపిక పట్ల విద్యార్థుల తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

ఘనంగా గంగాధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె 69 వస్త్ర దుకాణం యజమాని గంగాధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం స్నేహితుల నడుమ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. గంగాధర్ రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గంగాధర్‌రెడ్డి మిత్రులు ఎస్‌వి రమణ, అమర్‌నాథరెడ్డి, ప్రేమచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, పిపి చెంద్రాయుడు, నీలకంఠ, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో బాబు ష్యూరిటీ–భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు, కోరవానిపల్లె గ్రామాలల్లో శుక్రవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి టీడీపీ పరిశీలకుడు బుగ్గయ్య చౌదరి, టీడీపీ నాయకుడు మారెడ్డి జయభరత్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాలల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలు, రాక్షస పాలన తదితర విషయాలు వారు ప్రజలకు వివరించారు. టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోవు ఎన్నికలల్లో టీడీపీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించా రు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు శివమోహన్‌రెడ్డి, ఎలమకూరు జగన్, కంచిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ బాధితులను చులకనా భావంతో చూడరాదు: జడ్జ్ కె.లత

విశాలాంధ్ర-నందలూరు :: డిసెంబరు ఒకటవ తేదీ ఎయిడ్స్ డే సందర్భంగా నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు జడ్జ్ మరియు నందలూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మెన్ కె.లత ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితులను చులకనగా చూడకుండా వారిపట్ల మానవతా దృక్పదంతో ఉండాలని, వారికి ధైర్యం చెప్పాలని తెలియజేశారు. ఎయిడ్స్ వ్యాధికి గల కారణాలు, ఎయిడ్స్ రాకుండా నివారణ చర్యలు గురించి తెలియజేశారు. యువతలో మార్పు రావాలని, డ్రగ్స్‌కు బానిస అవ్వడం వల్ల, ఇంజక్షన్ల ద్వారా, పచ్చబొట్ల ద్వారా, రక్తమార్పిడి ద్వారా హెచ్ఐవి సోకే ప్రమాదం ఉందని తెలిపారు. హెచ్ఐవి బాధితులను చులకన చూడరాదని, వారికి సరైన ఆహారము, చికిత్స అందించడం ద్వారా కొంతవరకు నయం చేయవచ్చు అని తెలిపారు. హెచ్ఐవి బాధితులకు కూడా సమాజంలో సమాన హక్కులు ఉంటాయని తెలిపారు. ప్రతి పౌరుడు తన కుటుంబం సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ, నేరాలు ఆహ్వానించకుండా ఉన్నత పౌరులు ఎదగాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు, హెచ్.ఆనంద్ కుమార్, ఎస్. మహమ్మద్ అలీ, ఏ.వి సుబ్రహ్మణ్యం, జానీ, షమీవుల్లా ఖాన్, మోహన్, రాబిన్, పోలీసు వారు, పిఎల్‌వీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిని విమర్శించడం తగదు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవిని, వైసీపీ మహిళలు విమర్శించడం ఏమాత్రం తగదని తెలుగు దేశం పార్టీ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రామలక్ష్మమ్మ, నగర మహిళా ప్రధాన కార్యదర్శి పార్వతీలు హెచ్చరించారు. ద్వారకా నగర్ లో రెడ్డప్ప గారి మాధవి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మహిళ అన్నది మరిచి, వైసిపి మహిళలు మిడిమిడి జ్ఞానంతో హేళనగా మాట్లాడడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ఒక కులాన్ని కించపరుస్తూ విమర్శలు చేయడం, ఆ కులాన్ని అవమానించవరవడమే అన్నది వారికి తెలియకపోవడం సిగ్గుచేటన్నారు. ఉపముఖ్య మంత్రి అంజద్ భాషను, అంజద్ భాషగా సంబోధిస్తే దాంట్లో తప్పేముందో తమకు అర్థం కావడం లేదన్నారు. ఎంపీగా శ్రీనివాస రెడ్డి ఓడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది గుర్తు ఎరగాలని, వారు గుర్తు చేశారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన అంజద్ భాష అభివృద్ధి ఏమి చేశారని, ఆయన ఆర్థికంగా అభివృద్ధి చెందడం జగమెరిగిన సత్యం అన్నారు. రెడ్డప్ప గారి మాధవిని విమర్శించిన వైసీపీ మహిళలు ఎమ్మెల్యే కాక మునుపు ఆయన ఆస్తి ఎంత, ఇప్పుడు ఉన్న ఆస్తి ఎంతో అడగాలన్నారు. మహిళా ఎమ్మెల్యే అభ్యర్థిగా మాధవికి ప్రజాదరణను చూసి జీర్ణించుకోలేక, విమర్శలు చేయడం వారికే చెల్లిందన్నారు. కులాన్ని అడ్డుపెట్టి హేళనగా మాట్లాడిన నగిరి వైసీపీ ఎమ్మెల్యే రోజా నోటి దురుసును ఆ, కుల మహిళలు ఎండగట్టాలన్నది తెలుసుకోవాలన్నారు. మహిళలుగా, మహిళను హేళ నగా విమర్శలు చేయడం, వారి సభ్యత, సంస్కారం ఏంటో తెలియపరుస్తుందన్నారు, ఇప్పటికైనా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి గెలుపుకు మహిళలుగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కటారి స్వర్ణలత, శ్రీదేవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పక చేసుకోవాలి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలంలోని రబీ సీజనులో 2023 - 2024 కు సంబంధించిన పంట నమోదు కార్యక్రమం మొదలైంది. రబీ సీజను అక్టోబర్ నుండి వేసిన పంటలను జొన్న మినుము నువ్వులు మరియు ఉద్యాన పంటలన్నిటిని పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.ప్రసన్న తెలిపారు. రైతులు తమ యొక్క పట్టాదార్ వన్ బి మరియు ఆధార్ ఫోన్ నెంబర్లతో ఆయా రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ అసిస్టెంట్లను సంప్రదించి త్వరగా నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఎస్ఆర్ అండ్ పివిఎస్ఆర్ఎమ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో శుక్రవారంప్రపంచ ఎయి డ్స్ దినోత్సవం కార్యక్రమానికి నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధికి వ్యతిరేకంగా ఆకళాశాల కరెస్పాండెంట్ సి.వి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ వైద్యుడు సునీల్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఆరోగ్య సంరక్షణ సిబ్బంది రోగుల సంఘీభావంతో కళాశాల నుండి పట్టణంలోని ప్రధాన రహదారి వరకు ఎన్ .సి. సి. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటూ వ్యాధి కాదని అంటించుకుంటే వచ్చే వ్యాధి అని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా .సునీల్, ఐసీటీసి కౌన్సిలర్స్ రాజారెడ్డిలు ఎయిడ్స్ దినోత్సవంపై ప్రసంగించారు. వైద్యుడుమాట్లాడుతూ కేవలం కొన్ని మార్గాల ద్వారా మాత్ర మే ఒకరి నుంచి మరొ కరికి వ్యాప్తి చెందు తుంది. అంతే కాక ఇత ర వ్యక్తు లు ఉప యోగించిన సూదులు, బ్లేడ్‌లు మొదలైన వాటిని షేర్ చేసుకోకూడదని, రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారాన్ని తీసుకోవాల న్నారు. ఇప్పటికీ కొందరు ఎయిడ్స్, హెచ్ఐవీలపై ఉన్న అపోహల కారణంగా ఈరోజుల్లో కూడా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ వారిని దూరం పెడుతూ ఉంటారు తెలిపారు. రోగుల పట్ల మానవ త్వం ప్రేమ అనురాగాలు. రోగికి మానసిక వత్తులు లేకుండా సరైన పోషక ఆహారం అందించాలని తెలిపారు. అంతకుముందే కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమ ములో ప్రభుత్వ, ఐసీటీసీ కౌన్సిలర్స్ రాజారెడ్డిలు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పల్లా కృష్ణ పాల్గొన్నారు.

అధినేత చంద్రబాబుతో కలసి శ్రీవారి దర్శనం చేసుకున్న మేడా బాబు

విశాలాంధ్ర - రాజంపేట: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి దర్శనం చేసుకోవడం సంతోషంగా ఉందని రాజంపేట టిడిపి యువ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ఆయనతో కలిసి కొన్ని విషయాలను చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి లతోపాటు పలు నియోజకవర్గాల ఇంచార్జీలు మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర- నందలూరు :: మండ లంలలోని నందలూ రు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ జడ్జ్, కే.లత ఆధ్వర్యంలో శుక్రవారం "నాన్ బెయిలబుల్ వారెంట్లు (ఎన్‌బిడబ్ల్యూస్) సంబంధించి నందలూరు కోర్టు మరియు రాజంపేట కోర్టు పరిధిలో గల పోలీస్ అధికారులతో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌బిడబ్ల్యూస్ కేసులను త్వరితగతిన పరిష్కరిం చాలని సూచించా రు. డిసెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ సంబంధించి రాజీ పడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించాలని, జాతీయ లోక్ అదాలత్ సంబంధించి ప్రతిరోజు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డిఎస్పి జి.ఎస్ ప్రశాంత్, ఏపీపీ రాజంపేట ఎస్.రిహన, రైల్వే కోడూరు సిఐ టి.మధుసూదన్ రెడ్డి, నందలూరు ఎస్సై .ఎస్ అబ్దుల్ జహీర్, పెనగలూరు ఎస్సై బి.సుబ్బారెడ్డి, పుల్లంపేట ఎస్సై రఘు రాం, ఎస్సీబీ ఎస్ఐ ఇస్మాయిల్, రాజంపేట ఎస్ఐ వెంకటరమణ, మన్నూరు ఎస్ఐ భక్తవత్సలం, చిట్వేలు ఎస్సై సుభాష్ చంద్రబోస్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన యల్లటూరు

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట పోలీసు సబ్ డివిజనల్ కార్యాలయంలో శుక్రవారం డీఎస్పీ వి కె ఎన్ చైతన్యను రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సమీప భవిష్యత్తులో రాజకీయరంగ ప్రవేశం చేస్తున్న నేపథ్యంలో ఆయనను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందలూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు యల్లటూరు శివరామరాజు, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు షబ్బీర్ అహ్మద్, నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఆకుల చలపతి పాల్గొన్నారు.

రాయవరంలో వరల్డ్ ఎయిడ్స్ ర్యాలీ



విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె రాయవరం ఆసుపత్రి పరిధి లోని మడితాడు గ్రామం లో వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీ మరియు అవగాహనా సదస్సు.డాక్టర్ శేఖర్ రెడ్డి,రుబీనా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కలుసిత సూదులు మరియు రక్తం ద్వారా. అక్రమ లైంగికాక సంపర్కం ద్వారా ఎయిడ్స్ వ్యాపిస్తుందని పేర్కొన్నారు అనంతరం కూడలిలో మానవహారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు అఖిల్లా సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు. ఇందు వీర నారాయణ హెచ్ఇ సుగుణమ్మ ఎంపీహెచ్ ఎల్లమ్మ ల్యాబ్ టెక్నీషియన్ గంగాధర్ ఆశలు.పాల్గొన్నారు.

ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏపీవీఎస్‌పిసి ఎస్ ఆధ్వర్యంలోపట్టణంలో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ, ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. వాల్మీకిపురం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది,జూనియర్ కళాశాల విద్యార్థులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కలికిరి మండలం లోని అన్ని పోలింగ్ కేంద్రాలవద్ద స్పెషల్ క్యాంపెయిన్ డే

విశాలాంధ్ర-కలికిరి:-కలికిరి మండలం లోని అన్ని పోలింగ్ కేంద్రాల నందు ఈ శనివారం మరియు ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు బిఎల్ఓలు అందరు స్పెషల్ క్యాంపెయిన్ డే ను నిర్వహించి సదరు శిబిరం నందు 18 సంవత్సరాల వయస్సు నిండిన వారిని నూతన ఓటర్లుగా నమోదు చేయటం, చనిపోయిన వారిని జాబితా నుండి తొలగించడం మరియు ఓటరు జాబితా నందు మార్పులు చేయటం జరుగును.కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలికిరి ఎమ్మార్వో భాగ్యలత కోరడమైనది.

మళ్లీ జగనే ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-వాల్మీకిపురం:-మళ్లీ జగనే ముఖ్యమంత్రి అవుతారని వైస్ ఎంపీపీలు వై వెంకటరమణ, కిరణ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం చింతపర్తి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఏపీకి మళ్లీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నారని ఓట్లు అడిగే దమ్ము ధైర్యం ఒక్క వైసీపీకే ఉందని వారన్నారు. వైసిపి మండల అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం లు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రుల పాలన ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి పాలన వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు.అనంతరం అభివృద్ధి క నపరిచిన డిజిటల్ బోర్డును ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, సచివాలయ ల కన్వీనర్ రాయుడు, ఆనంద, నల్లంకి నరసింహులు, ఎర్రగుంట్ల బావి రమణ సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-బి కొత్తకోట: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా బి కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంబంధించిన అధికారులు విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన సదస్సు కల్పిస్తూ తగిన సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం పట్టణంలో స్థానిక జ్యోతి బస్టాండ్ నుండి రంగసముద్రం రోడ్డు బైపాస్ రోడ్డు దిగువ బస్టాండ్ మీదగా పిటిఎం రోడ్డు ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో ఎయిడ్స్ నిర్మూలన పై విద్యార్థులు ప్లే కార్డులు చేత పట్టుకొని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ ఎన్ఎస్ఎస్ అధికారి వెంకటేష్ వైద్య సిబ్బంది భారతి పాల్గొన్నారు.

కాలవలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-బి కొత్తకోట: బి కొత్తకోట పటంలోని పలు వీధులలో మురికినీటి కాలువలు రోడ్డు పనులను శుక్రవారం కమిషనర్ పి ఆర్ మనోహర్ తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు అక్కడ జరుగుతున్న పనులను దగ్గర ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మురికినీటి కాలవలు శుభ్రంగా ఉంచటం నివాస ప్రాంత లలో ప్రజలు చెత్తాచెదారం వేయకుండా మున్సిపల్ సిబ్బంది సూచించిన ప్రదేశంలోనే వేయాలని ఆయన ప్రజలకు సూచించారు నివాస ప్రాంతాలలో ప్రజలు శుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆరోగ్య బారిన పడకుండా ఉంటారన్నారు ఆయన వెంట మున్సిపాలిటీ ఆర్ ఐ శ్రీనివాసులు సిబ్బంది ఉన్నారు

వైకాపా నాయకుల భూఆక్రమణ -ప్రశ్నించి అడ్డుపడ్డ కుటుంబ సభ్యులపై దాడి.

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు నియోజకవర్గంలోని :కలకడ మండలంనికి చెందిన పాపయ్య కుమారుడు ఆనందకు పట్టణంలోని నడిబొడ్డున యర్రయ్య గారిపల్లి తన ఇంటి ఆవరణలో రెండు కుంటలు భూమి ఉండడంతో,కొంతమంది అధికారపార్టీ నాయకులు దౌర్జన్యంగా జేసిబితో చదును చేస్తుండడంతో ఆనంద కుటుంబ సభ్యులు అడ్డుపడడంతోఆనంద,ఆయన భార్య శశికళ,తల్లి మంగమ్మపై దాడిచేసి గాయపరిచినట్లు ఆరోపించారు.21/2సర్వే నంబర్ గల రెండు కుంటల భూమి 1971నుండి మా అనుభవంలో ఉందని దానికి సబందించిన పత్రాలు మా దగ్గర ఉన్నాయని మీడియాను కోరారు.అధికారపార్టీ నాయకుల దగ్గర ఎలాంటి ఆధారాలు లేకపోయినా మాపై దౌర్జన్యాలకు పాల్పడి కుటుంబసభ్యులకు గాయపరిచినట్లు ఆరోపించారు.సంబంధిత అధికారులు పూర్వాపరాలు పరిశీలించి తగున్యాయం చేయాలని కోరారు.ఇది ఇలా ఉండగా మాపై వారు కూడ దాడి చేశారని, తమకు కూడ గాయాలు అయ్యాయని తెలిపారు. ఇరువర్గాలు ఘర్షణపడి కలకడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసుకున్నారు.

అంగన్వాడీల సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలి
అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి:ఏఐటీయూసీ

విశాలాంధ్ర-మదనపల్లి : రాష్ట్రంలో అంగన్వాడీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం పెంచి అమలు చేయాలని, డిసెంబర్ 8వ తేదీ నుంచి అంగన్వాడీలు చేపడుతున్న నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప తెలిపారు.శుక్రవారం మదనపల్లి స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ అక్కా చెల్లెమ్మలకు తెలంగాణా కన్న అదనంగా వేతనాలు పెంచుతామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ నీటి మీద వ్రాతలుగా మిగిలిందన్నారు.అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని,2022 లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చెయ్యాలని ఇచ్చిన తీర్పు నేటికీ మన రాష్ట్రంలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎమ్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డప్ప, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఖాదర్ భాషా, తిరుమల, ముబారక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర్,సహదేవ, నాగరాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు

ఎయిడ్స్ మహమ్మారిని పార దోలుదాం

విశాలాంధ్ర-రామసముద్రం: ఎయిడ్స్ మహమ్మారిని పారదోలుదామంటూ హెచ్ఐవి నివారిద్దాం అంటూ స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు పిలుపునిచ్చారు శుక్రవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పురవీధులలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు చెక్ పోస్ట్ లో మానవహారం నిర్వహించారు ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు అక్రమ సంబంధాలు విచ్చలవిడి లైంగిక సంబంధాలతో ఎయిడ్స్ వ్యాపిస్తుందని పేర్కొన్నారు కార్యక్రమంలో డిపిఎంఓ శ్రీనివాసులు మెడికల్ ఆఫీసర్ లీల మనోహర్ హెడ్ కానిస్టేబుల్ లు చంద్రరాజు శ్రీనివాసులు గంగిరెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ కు చికిత్స లేదు నివారణ ఒక్కటే మార్గం

విశాలాంధ్ర-పీలేరు:- ఎయిడ్స్ మహమ్మరి వ్యాధికి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై. వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వాలింటీర్లు అధ్యాపకులచే పీలేరు పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, నివారణపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలకృష్ణ, కళాశాల అధ్యాపకులు ఆఫిజుల్లా,రమణ, భాస్కర ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వార్డు బాట పట్టిన సర్పంచ్- పారిశుద్ధ్య పనులు శరవేగం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు పట్టణంలోని 20 వార్డులలో సర్పంచ్ జీనత్ షఫీ వార్డు బాట పట్టారు. తొలుత 20వ వార్డు రైల్వే స్టేషన్ నుంచి కామటం పల్లి వరకు పేరుకుపోయిన చెత్తాచెదారం, డ్రైనేజీ, మురికి నీటికాలువల శుభ్రం మరియు ఇంటింటికి నీటి సరఫరా తతితర విషయాలపై పారిశుద్ధ్య కార్మికులను వెంటబెట్టుకొని అక్కడున్న చెత్తాచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జీనత్ షఫీ మాట్లాడుతూ ప్రతిరోజు ఒక వార్డ్ ఎంచుకొని పీలేరు పట్టణంలో ఎన్ని వార్డులు ఉంటాయో అన్ని వార్డులలో ఆయా వార్డు సభ్యులను వెంటబెట్టుకొని పారిశుధ్య కార్మికులను తీసుకొని పంచాయతీ ఈవో, శానిటరీ ఇన్స్పెక్టర్ తో సహా వార్డులలో వెళ్లి క్లీన్ అండ్ గ్రీన్ స్వచ్ఛ పీలేరు లక్ష్యంగా చేసుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో ప్రసాద్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ రవికుమార్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులు ఎన్‌సిసిలో ప్రతిభ

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో నందు యెన్.సి.సి విభాగము కు చెందిన ఏం. లోహిత రెడ్డి, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సి.టెక్ రెండవ సంవత్సరము చదువుతున్న క్యాడెట్ సికింద్రబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఇంటర్ గ్రూప్ పోటీలలో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. తిరుపతి యెన్.సి.సి గ్రూప్ నుండి ఎంపిక అయిన ఈ క్యాడెట్ ఇందులో ఫ్లాగ్ ఏరియా లో మూడవ స్థానం లో నిలిచినట్లు ఆయన అన్నారు. ఈ క్యాడెట్ ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, యెన్.సి.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్ అభినందనలు తెలియజేసారు.

ఆదిత్య కళాశాలలో నాక్ బృందం సందర్శన

విశాలాంధ్ర-మదనపల్లి: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ వారిచే నాక్ బృందం న్యూఢిల్లీ సభ్యు లు ప్రొఫెసర్ నరేంద్ర బహదూర్ సింగ్ వైస్ ఛాన్సర్ ఆఫ్ కాజా మొహిద్దిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ, లక్నో, ఉత్తర ప్రదేశ్, ప్రొఫెసర్ జగదీప్ సింగ్ లెటర్, ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , కురుక్షేత్ర, హర్యానా మరియు డాక్టర్ దత్తాత్రేయ బోర్ మనే, ప్రిన్సిపాల్ ఆల్ ఇండియా శ్రీ శివాజీ మెమోరియల్ సొసైటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, పూణే, మహారాష్ట్ర, సందర్శించారు. కళాశాలలోని అన్ని విభాగాలని క్షుణ్ణంగా పరిశీలించారు. తదనంతరం ప్లేస్మెంట్ సెల్, యోగ సెంటర్, కెరీర్ కౌన్సిల్ సెంటర్, యాంటీ ర్యాగింగ్ సెల్, లైబ్రరీ, స్పోర్ట్స్, జిమ్ సెంటర్, కళాశాల మెస్ మరియు హాస్టల్స్ సందర్శించారు. చివరగా కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బందిని కలసి బోధనా పద్ధతులు బాగున్నాయని అభినందించారు. చివరగ కళాశాల ఛైర్మన్ రామ్మోహన్ రెడ్డి గారు, ప్రెసిడెంట్ ఎన్ నాగమల్లారెడ్డి , డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ బాబు మరియు డాక్టర్ వివిఎన్ భాస్కర్ గారు హెడ్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ వివిధ అన్ని విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులను కలసి నాణ్యమైన విద్య అందిస్తున్నారని వసతులు చాలా బాగున్నాయని సంతృప్తి చెందారు.

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఎస్ఐఆర్‌డీఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం సంధర్భంగా పట్టణంలోని సాయి కుటీర్ రోడ్డులోని లేపాక్షి డిగ్రీ కళాశాలలో విధ్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా డా.శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పొంది మీ చుట్టుప్రక్కల వారికి అవగాహన కల్పించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులను ఆదరించాలన్నారు. ఎయిడ్స్ పట్ల కుల సంఘాలలో పూర్తిస్థాయిలో అవగాహణ కల్పించాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్ శివశంకరయ్యలు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులను సమాజంలో ఆదరిం చాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశాఖ వారు ఎయిడ్స్ వ్యాధి పట్ల మా కళాశాల విధ్యార్థులను అవగాహణ కల్పించడం పట్ల ఆరోగ్యశాఖ వారిని అభినందించారు. ప్రాధమిక వైద్యాధికా రిని డా.హిమబిందు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందన్నారు. ఎయిడ్స్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు నడుంబిగిం చాలని పిలుపునిచ్చారు. అనంతరం సాయికుటీర్ రోడ్డు, వైఎంఆర్ కాలనీ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్‌డీ సొసైటీ అధ్యక్షులు ఎంపీ సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీ జ్యోతి, ఆశాలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఏకలవ్య ఫౌండేషన్ వారు సెప్టెంబర్ అక్టోబర్ మాసంలో నిర్వహించిన వ్యాస రచన, గ్రామాల సర్వే, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గురించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షల్లో 9 10 తరగతి విద్యార్థులు ప్రతిభ చాటారు వీరికి ఏకలవ్య ఫౌండేషన్ వారు క్రీడా సామాగ్రి, విద్యాసామాగ్రి, ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్వే అంటే నిరక్షరాస్యత ఆ గ్రామం బ్యాంకు రుణాలు నుండి ఎంత అభివృద్ధి చెందింది మరుగుదొడ్లు గ్రామ ఆర్థిక అభివృద్ధి చెందిందా లేదా నిరుద్యోగం నిరక్షరాసత గురించి విద్యార్థులు స్పష్టంగా రాశారని ఆయన అభినందించారు ఇలాంటి పోటీ పరీక్షల ఎన్నో ఎదుర్కొని ఉన్నత శిఖరాల అధిరోహిం చాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు నిత్య పూజయ్య, సుధాకర్ విజయ విజయ కుమారి, జమ్రుద్యోగం సుమియా, అరుణ కుమారి ప్రసాదు రాజేశ్వరి భారతి సుధీర్ పిడి సోమశేఖర్ నాయక్, శ్రీనివాసులు రసూల్ , శ్రీకల, తదితరులు పాల్గొన్నారు.

యువత రక్తదానం చేయడం అభినందనీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దూదేకుల హక్కుల పోరాట సమితి 13వ రక్తదాన శిబిరంలో కులమతాలకు అతీతంగా యువత రక్తదానం చేయడం అభినందనీయమని సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ అన్నారు. శుక్రవారం పాత కలెక్టరేట్ ఎదుట రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ ఒకటో తేదీన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నామని తెలిపారు. పౌష్టికాహార లోపం వల్ల ఎంతోమంది రక్తహీనతతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారం ప్రజలకు అందివ్వడంలో బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందేల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ప్రజలకు తన వంతు సహాయం చేసేందుకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తూ ఉన్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కులాల పేరుతో విభజన జరుగుతోందని, దూదేకుల కులం ద్వారా అన్ని కులాలను కలిపేందుకు రక్తదాన శిబిరం దోహదపడుతుందని చెప్పారు. ముఖ్యఅతిథి ఎన్ఆర్‌జీఎస్ డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి జుబేదాబేగం శిబిరం ప్రారంభిస్తూ మాట్లా డారు. దూదేకుల హక్కుల పోరాట సమితి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. దిశా డిఎస్పి రమాకాంత్ మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాన్ని కొనసాగిస్తూ ఉండడం అభినందనీయమని చెప్పారు. తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రక్తదానం చేయడం హర్షనీయమని తెలిపారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ రాష్ట్ర మైనార్టీ నాయకులు ముక్తియార్, అమీర్ బాబు, శుభాన్ బాషా, నూర్ మహమ్మద్, రిటైర్డ్ ఎస్పి షేక్ షావలి, నబి రసూల్, హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, సమితి రాష్ట్ర కోశాధికారి రూపనగుడి హుస్సేన్, కార్యదర్శి నజీర్, గౌరవ సలహాదారు పగిడాల ఓబులేసు, బాబయ్య, నాగూర్, సోషల్ మీడియా ఇన్చార్జి అబ్దుల్ రజాక్, డాక్టర్ నూరి పరి, కొలిమి శుభాన్, ఎత్తపు అమీర్ బాషా, షఫీ, గుంటూరు లాలు వజీర్, ఆదాం షఫీ, రజియా, నబిహా, చెరుకూరు నాగూర్, రక్తదాతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం జుబేదాబేగం రక్తదాతలకు మొమెంటోలు ప్రదానం చేశారు.

భార్య కనపడలేదు అంటూ భర్త పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని సరస్వతి పల్లి గ్రామానికి చెందిన పెయ్యల సరస్వతి(22) నవంబర్30వ తేదీ అర్ధ రాత్రి సమయం నుంచి తన భార్య కనబడడం లేదని శుక్రవారం భర్త పేయ్యల చిన్న రెడ్డియ్య రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఎస్సై కొండారెడ్డి తెలిపారు .వివరాలు ఇలా ఉన్నాయి కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం నరస రామయ్య గారి పల్లి చెందిన నల్లగాని గురయ్యా కుమార్తె దేవి నీ రెండు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నానని తమకు ఇంత వరకుపిల్లలు లేరని. తన భార్యకు తనకు ఎలాంటి గొడవలు వచ్చేది కాదని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. తాను ప్రతిరోజు కూలి పనికి పోయి జీవనం సాగించుకుంటున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 30న అర్ధరాత్రి నుంచి తన భార్య వెయ్యల దేవి కనిపించక పోవడముతో చుట్టుపక్కల గ్రామాలు తిరిగి బంధువులకు అత్తమామలకు ఫోన్ ద్వారా విచారించిగా ఎక్కడ కనిపించకపోవడంతో రామాపురం పోలీసులకు చిన్న రెడ్డయ్య ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నిర్మూళనకు చేయి చేయి కలిపి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని అన్నారు. ఎయిడ్స్ ఒక వ్యాధి మాత్రమే అని, అంటరా నితనం కాదని, ఎయిడ్స్‌ను భయపడవద్దు అని అన్నారు. జంతుశాస్త్రం అధ్యాపకు రాలు తులసీ మాట్లాడుతూ ఎయిడ్స్‌ని చూసి భయ పడకు నీ ధైర్యమే దానికి అసలైన మందు అని అని సూచించారు. 1988 నుంచి ప్రతి ఏటా డిసెంబర్ 1వ తేదిన ప్రపంచ ఎయిడ్స్ డేగా జరపాలని డబ్ల్యూ హెచ్ఓ అన్ని దేశాలకు పిలుపునిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యన్‌యస్‌యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ముడియం గురుస్వప్ప, అధ్యాపకులు శారద, జగన్, బాలసుబ్బయ్య, శ్రావన్, కిరణ్, హరిబాబు, విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం

విశాలాంధ్ర -రాజంపేట: వృత్తినే దైవంగా భావించి వై ఆర్ జి కేర్ విభాగంలో సీసీఎఫ్ గా రాజంపేట, రైల్వే కోడూరు ఐసిటిసి భాగంలో పనిచేస్తున్న కాంచనకు శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్వో శైలజ చేతుల మీదుగా రాయచోటిలో ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కాంచన మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలకు చేసిన సేవలను అధికారులు గుర్తించి పురస్కారాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పిల్లలకు సేవలు చేస్తానన్నారు.

వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆలీవర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండలంలోని పలుగురాళ్లపల్లె పంచాయతీలోని ఎర్రంపల్లె గ్రామానికి చెందిన మోరతోటి ఆలీవర్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా పదవి కల్పించిన జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సురేష్‌బాబుకు మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డికు, బి.మఠం జడ్పీటీసీ రామగోవిందారెడ్డికు, ఎంపీపీ వీరనారాయణరెడ్డికు, వైసీపీ మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్‌కు మండల ప్రజా ప్రతినిధులు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవిని కల్పించిన వైకాపా కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బాధ్యత కల్పించడంతో పార్టీకి విశ్వాసంగా ఉంటూ రాబోయే ఎన్నికలలో వైకాపా గెలుపుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

రబీ పంటలకు ఈక్రాప్ తప్పనిసరి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రబీ సీజన్‌కు సంబందించి ఈక్రాఫ్ బుకింగ్ యాప్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో వెంటనే ఈ సీజన్‌లో సాగులో ఉన్న పంటలను ఈక్రాప్ నమోదు తప్పనిసరిగా చేయాలని కమలాపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.వి.నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె మండలాల పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు ఈక్రాఫ్ బుకింగ్, రబీసీజన్‌లో చేపట్టవలసిన అంశాలపై ఆయన శుక్రవారం స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయ ప్రాంగణంలో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో సహాయకులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంటూ కోతకోసిన పంటను జాగ్రత్తగా నిల్వ ఉంచుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఎర్రగుంట్ల రెవెన్యూ గ్రామపరిధిలో జరుగుతున్న ఈ క్రాఫ్ బుకింగ్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్‌రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో వీరపు నాయునిపల్లె మండల వ్యవసాయ అధికారి శ్యాంబాబు, కమలాపురం హబ్ వ్యవసాయ అధికారి రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని ఎయిడ్స్ వచ్చిన వారిపట్ల చిన్నచూపు చూడకుండా దయతో వారిని ఆదరించాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రభుత్వము అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్‌పిఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా యువత ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు.

ఈవీఎంల పనితీరు పరిశీలన

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల అధికారి నరేంద్ర సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 రాబోయే ఎన్నికల ఈవీఎంల పనితీరు పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాటి యొక్క పనితీరు ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాలను ఆయన తెలియపరిచారు. ప్రతి ఈవీఎంలు పరిశీలించి ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియపరుస్తామని తెలిపారు.

ముగిసిన అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్

విశాలాంధ్ర - రాజంపేట: బోయనపల్లి లోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసీఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ నవంబర్ 28వ తేది నుంచి ప్రారంభమై 30వ తేది వరకు జరిగింది. ఈ వర్క్ షాప్ లో గోపీరాజ్, ఏపీఎస్ఎస్ డీసీ వారు క్లౌడ్ ఉపయోగాలు, ఆపరేటింగ్ సిస్టమ్ విశిష్టత తదితర విషయాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ లో పాల్గొనడం వలన తమ మేథోశక్తిని పెంపొందించుకోవచ్చున్నారు. తమ కళాశాలలో ఇలాంటి వర్క్ షాప్ ను ప్రారంభించి విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వడంపట్ల తమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సి మదన్ కుమార్ రెడ్డి, డాక్టర్ టి హరికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం: ఆర్డీఓ

విశాలాంధ్ర - రాజంపేట: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏరియా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డిఓ రామకృష్ణారెడ్డి పాల్గొని జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలగజేయాలని, ఇందుకోసం వైద్య ఆరోగ్యశాఖతో పాటు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, అనధికారులు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారిని వివక్షకు గురి చేయరాదని వారిని ప్రేమతో ఆదరించాలని కోరారు. జిల్లాలో హెచ్ఐవి తగ్గుముఖం పడుతోందని గణాంకాలు తెలుపుతున్నాయని ,హెచ్ఐవి నిర్మూలనలో కృషి చేస్తున్న అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నకృష్ణ, లక్ష్మీప్రసన్న, సౌజన్య, వికాస్, అశోక్, ఐసిటిసి కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, టీబీ సూపర్వైజర్ జయప్రకాశ్, శివరాం, జగన్, లక్ష్మీదేవి, సిద్ధిరామయ్య, ఎన్సిసి విద్యార్థులు, ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కె.పి ఉల్లి శాశ్వత కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు నియోజక వర్గంలో కేపీ ఉల్లి శాశ్వత కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఏ.పి. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. భాస్కర్, భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పి.శ్రీరాములు, ఏఐటియూసి నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి.శివరామ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భౌగోళికంగా ఇతర దేశాలలో సైతం కేపీ ఉల్లి దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టడమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఉపయోగపడుతుందని, మైదుకూరు నియోజకవర్గం లో దాదాపు 600 ఎకరాలకు పైగా కేపీ ఉల్లి పండించడం జరిగిందని వెంటనే ప్రభుత్వం కొలువు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే ఎగుమతి సుఖాన్ని రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.వి. శ్రీనివాసులు, ఏ.పి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య, ఏ.పీ. రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు బంగారు కొండయ్య, కంచం నారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రాంట్లు విడుదల చేయాలి : ఎస్టీయు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : పాఠశాలలకు రావాల్సిన నిధులు మంజూరు చేయకపోతే, నిర్వహణ ఎలా సాధ్యమని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకట సుబ్బయ్యలు ప్రశ్నించారు. శుక్రవారం కడపలోని జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం నందు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎ.ప్రభాకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన తదనంతరం వారు మాట్లాడుతూ, గత సంవత్సరం కూడా పాఠశాలలకు అరకొర నిధులు విడుదల చేసి, చేతులు దులుపుకున్నారన్నారు. పాఠశాలలు తెరిచేనాటికి నిధులు నిధులు విడుదల చేయాల్సింది పోయి, ఈ ఏడాది పాఠశాలలు తెరచి ఏడు నెలలు కావస్తున్నప్పటికీ, ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వలేదన్నారు. ఈ కారణంగా ప్రధానోపాధ్యాయులు వేలకు వేలు వస్తున్న కరెంటు బిల్లులు కట్టలేక సతమతమవుతున్నారన్నారు. అదే విధంగా పరిశుభ్రతా సామాగ్రి, బోధనాభ్యసన సామాగ్రి కొనుగోలుకు మరియు జాతీయ పండుగలు, రకరకాల సమావేశాల నిర్వహణకు తమ జీతాలనుండి ఖర్చు చేసి,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వమే పాఠశాలల కరెంటు బిల్లులు చెల్లిస్తుందన్న విద్యాశాఖమంత్రి మాటలు నీటిమూటలయ్యాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణం పాఠశాల నిధులు విడుదల చేయాలన్నారు.లక్షలకు లక్షలు వెచ్చించి, నాడునేడు ఫేజ్-1 ద్వారా సరఫరా చేయబడిన నీటిశుద్ధి యంత్రాలు చాలా పాఠశాలల్లో పనిచేయడం లేదని, వాటిని ఎవరు మరమ్మత్తులు చేస్తారో కూడా తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వెంటనే మరమ్మత్తులు చేసి, పిల్లలకు శుద్ధినీటిని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే కంప్యూటర్ టీచర్ లేని కారణంగా ఉన్నత పాఠశాలల్లోని కంప్యూటర్లు నిరుపయోగమై, విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై ఎపిసి స్పందిస్తూ, ఎస్పీడి దృష్టికి తీసుకు వెళ్లి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.ఎపిసిని కలిసిన వారిలో ఎస్టీయు జిల్లా నాయకుడు బి.సుబ్బారెడ్డి ఉన్నాడు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిడిఓ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : పేదల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ జాషువా కోరారు. శుక్రవారం వివిఆర్ ఖండ్రిక గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీ హైస్కూల్ వద్ద జరిగిన విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్, పిఎం ఆవాజ యోజన, ఆయుష్మాన్, భారత్ జీవన్ జ్యోతి తదితర పథకాల గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దాసరాజు జయ ప్రకాష్ నారాయణ వర్మ మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేద కుటుంబాల వారు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా పొందవచ్చన్నారు. ప్రధాని మోడి అద్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ అద్వర్యంలో ఏఇ కెవి.రమేష్, పంచాయితీ సెక్రటరీ హరితమ్మ, విఆర్ఓ పెంచలయ్య, బిజెపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వాక్చర్ల సుబ్బారావు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-చెన్నూరు : ఉధ్యానాధికారిని జ్యోతిర్మయి మామిడి తోటల సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్యోతిర్మయి మాట్లాడుతూ మామిడి తోటలలో యాజమాన్య పద్ధతులు మరియు పురుగుల, తెగుళ్ల నివారణ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన ప్రతి సందేహానికి డా.మానస సమాధానం ఇవ్వడం జరిగింది. కలుపు నివారణకై తొలకరిలో లోతు దుక్కులు, చేసుకోవాలి.పచ్చిరొట్ట పైర్లు వేసుకోవాలి. అక్టోబర్, నవంబర్లో పైపైన దుక్కులు (రోటోవేటర్) చేసుకోవాలి. పూత, పిందే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని డిసెంబర్, జనవరిలో పూత సమయం, తెల్ల పూత దశలో పురుగుమందుల పిచ్చికారి చేయకూడదు. ప్లానోఫిక్స్ - 1ఎంఎల్/4.5లీటరు లేదా ఎన్ఎఏ 20పీపీఎం 1గ్రా/50 లీ చేయాలి. మొగ్గ విచ్చుకోవడానికి 13-0-4510గ్రా./ లీ. పింద పెరిగే దశలో యూరియా 5గ్రా. మరియు 13:0:45 -10 గ్రా.పిచికారీ చేయాలి. వేప నూనె ప్రతి 2 నెలలకు ఒకసారి పిచికారీ చేయాలి. మట్టి పరీక్ష చేసుకోవాలని, మామిడి పూత బాగా రావడానికి , సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, ఉద్యాన రైతులందరు కలిసి ఎఫ్పీఓ (గ్రూపుగా ఏర్పడి మండలంలో కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలి అని చెప్పారు. దీనికి గాను ఉద్యానశాఖ నుంచి 75% రాయితీ కల్పిస్తామని చెప్పారు. ట్రైకోడర్మ విరిడి,సూడో మోనాస్ వినియోగం గురించి మరియు వాటి లాభాల గురించి వివరించారు. నువ్వులు మరియు వేరుసెనగ పంటల్లో సూటి ఎరువులు అయిన సింగిల్ ఫాస్పేట్ ని వాడడం ద్వారా నూనె శాతం పెంచుకోవచ్చని తెలియజేయడం జరిగింది. రబీ ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిని శ్రీదేవి, గుజ్జులపాడు సర్పంచ్ సీ.ప్రమీల, వ్యవసాయ విస్తరణ అధికారి ఇందిరా పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోండి



విశాలాంధ్ర- రామాపురం : రాయచోటి పట్టణంలోనే సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో శనివారం జరిగే మెగాజాబ్ మేళా ను అర్హులైన నిరుద్యోగయువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను మండలంలోని రాయచోటి నియోజకవర్గం పరిధి లోని లక్కిరెడ్డి పల్లె రామాపురం గాలివీడు మండలాల్లోనే అర్హులైన యువతీ యువకులు పదో తరగతి నుంచి పీజీ వరకు బీటెక్ ఎంటెక్ చదివిన విద్యార్థులు ఈ జాబ్ మేళాకు హాజరుకావాలని కోరారు. ఈ జాబ్ మేళాకు 100 కంపెనీలు పదివేల మందికి పైగా ఉద్యోగాలు ఇస్తారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సుకుమార్ రెడ్డి, భక్తవత్సల్ రెడ్డిపాల్గొన్నారు.

వైసీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి 14వ వార్డుకు చెందిన పలు కుటుంబాలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డా.ఎం.సుధీర్రెడ్డి సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే పాతవారితో పాటు కొత్త వారికి కూడా పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జంషిద్తో పాటు ఇస్మాయిల్, ఖాదర్వలి పాల్గొన్నారు.

ఏపీ జెన్కో థర్మల్ డైరెక్టర్కు వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఏపీ జెన్కో డైరెక్టర్ బాబ్జీ ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఆర్టీపీపీ 1535 యూనియన్ నాయకులు శుక్రవారం డైరెక్టర్ బాబ్జీని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై ఓ వినతిపత్రం అందజేశారు. ఆర్టీపీపీ నుండి రామేశ్వరం మీదుగా ప్రొద్దుటూరు వరకు రోడ్డు అధ్వాన్నంగా ఉందని ఆ వినతిపత్రంలో వివరించారు. అలాగే పరిశ్రమలోని పలు సమస్యలపై డైరెక్టర్కు వినతి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి.రామకృష్ణారెడ్డి, రీజనల్ కార్యదర్శి ఎన్.రమణయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎం.జనార్దన్రెడ్డితో పాటు కె.భాస్కర్రెడ్డి, మధుసూదన్, సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

భూపంపిణీలో దళితులకు అన్యాయం : డిహెచ్పిఎస్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అసైన్మెంట్ కమిటీ నిర్వహణ ద్వారా భూమి పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా, రాయచోటి నియోజకవర్గ అసైన్మెంట్ కమిటీ చైర్మన్ గా ఉన్నటువంటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు పంపిణీ చేయు విషయంలో అడ్డుకొని తీవ్ర అన్యాయం చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పై జాతీయ ఎస్సీ కమిషన్ కు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ తెలిపారు. రాయచోటిలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంచాల హరి జిల్లా కోశాధికారి వందాడి రెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.